సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 27 మార్చి 2024 : పేజీలు 8

## వీధి వ్యాపారులపై
# జిహెచ్ఎంసి ప్రతాపం

### సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అధికారుల అత్యుత్సాహం రెక్కాడితే గానీ డొక్కాడని వీధి వ్యాపారులపై జిహెచ్ఎంసి ప్రతా పం చూపింది. షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులో ఎటువం టి ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది మంగళవారం ఉదయం పేద వీధివ్యాపారుల వ్యాపారాలపై దాడులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులోని దుకాణ సముదాయాలను పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో కలిసి గాజులరామారం సర్కిల్ కార్యాలయానికి చేరుకొని ఉప కమిషనర్ మల్లారెడ్డితో సమస్య తీవ్రతను చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులో అనేకమంది వీధి వ్యాపారులు కూరగాయలు, మిగతా 2లో



## ఏరియా ఆసుపత్రిలో రోగుల పట్ల
# వైద్యుల నిర్లక్ష్యం

- పరీక్షలు చేయకుండానే హై రిస్క్ కేసంటు వేరే ఆసుపత్రికి రిఫర్ చేస్తున్న వైనం
- కార్పోరేటర్ లచ్చిరెడ్డికి బాధితుల ఫిర్యాదు
- ఆసుపత్రిని సందర్శించి వివరాలు తెలుసుకున్న లచ్చిరెడ్డి
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులపై చర్యలకు డిమాండ్



సూపరిటెండెంట్‌ను కలిసి ఆసుపత్రి వివరాలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనగరంతో పాటు రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎంతో మంది రోగులు వైద్యం కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల వైద్యం కోసం అన్ని వసతులు ఉన్న ఏరియా ఆసుపత్రికి ప్రతి రోజు వందల సంఖ్యలో రోగులు వచ్చి తగిన చికిత్స పొందుతున్నారు. నమ్మకంతో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వచ్చే వారికి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మిగతా 2లో

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికతను అలవర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఆర్కే పురం లో ని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, దేవాలయ చైర్మన్ జగిని రమేష్ గుప్తా, నియోజకవర్గ బి అర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవిం ద శర్మ, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షు రాలు ఊర్మిళా రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీని వాస్, కంచర్ల శేఖర్, జగన్, మహేందర్ రెడ్డి, ఋషి,యాదవ రెడ్డి, మురిశెట్టి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పోలింగ్ అధికారులు, సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మంగళవారం తన ఛాంబర్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పోలింగ్ అధికారులు, సిబ్బంది మిగతా 2లో



# భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితం

## • ఆతిథ్య ఉపన్యాసంలో ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ • త్రిపుర రైతులపై పుస్తకావిష్కరణ



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, వ్యవసాయ వర్గ సంబంధాలపై చారిత్రక , ఆర్థిక సరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని డాక్టర్ మధుర స్వామినాథన్ అన్నారు.బెంగళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్, ఆర్థిక విశ్లేషణ విభాగాధిపతి అయిన ఆమె మంగళవారం 'సమకాలీన భారతదేశంలో వ్యవసాయ సంబంధాలు' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తమిళనాడులో గమనించిన మార్పులను ప్రస్తావిస్తూ,గ్రామీణ భారతదేశంలోని వ్యవసాయ సంబంధాల సంక్లిష్ట, స్వభావంపై ఉపన్యసించారు.మనదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భూస్వాములు,రెతులు, వ్యవసాయ కార్మికులతో సహా వివిధ తరగతులను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. స్థానిక వెవిధ్యాలను, చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాలన్నారు. గ్రామీణ రుణం, భూమి యాజమాన్యం, గ్రామీణ భారతంపే పెట్టుబడిదారీ విధానం వంటి సమస్యలను ఆమె వివరించారు. అధ్యాపకులు ,విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు జవాబులిచ్చారు.ఈ సందర్భంగా, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ రచించిన 'ట్రైబ్ క్లాస్ లింకేజ్: త్రిపురలోని రైతాంగ ఉద్యమ చరిత్ర,రాజకీయాలు' అనే పుస్తకాన్ని డాక్టర్స్ స్వామినాథన్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం త్రిపురలోని గిరిజన జనాభాలో వ్యవసాయ వర్గ సంబంధాల అభివృౌద్ధి కి సంబంధించిన చారిత్రక అధ్యాయనాన్ని నివరిస్తుంది. డాక్టర్ ఖాన్ తన పరిశోధనా ప్రయాణం, ఈ పుస్తకాన్ని రచించడంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను ఈ సందర్భంగా పేర్కొన్నారు.జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని స్వాగతించి , సదస్యులకు పరిచయం చేశారు. డాక్టర్ రోమా వందన సమర్పణతో సమావేశం ముగిసింది



# ఏరియా ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**కొన్ని ఇబ్బందులు తప్పడం లేదు. రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వైద్య పరీక్షలు చేయకుండానే హై రిస్క్ కేసులంటు కోటి ఆసుపత్రికి రిఫర్ చేయడం లేదంటే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లండి అని ఉచిత సలహా ఇవ్వడం వారికి అలవాటుగా మారింది. ఈ విధంగానే ఈనెల 25న సోమవారం మధ్యాహ్నం ఒక నిండు గర్భిణి డెలివరీ కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వస్తే డ్యూటీలో ఉన్న డాక్టర్ పేషెంట్ను చూడకుండానే హై రిస్క్ కేసంటు కోటి ఆసుపత్రికి వెళ్లాలని రిఫర్ చేశారు. పేద వారైనా పేషెంట్ కోటి ఆసుపత్రికి వెళ్లగా ఇక్కడ కాదు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికే వెళ్లాలంటు వారు తిరిగి పంపించారు. సుమారు ఐదు గంటల సేపు ఇబ్బందులు పడ్డ గర్భిణిని కుటుంబ సభ్యులు చేసేది లేక దిక్కుతోచక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా మహిళ మగ శిశువుకు జన్మనిచ్చింది. ఊపిరి పిల్చుకున్న కుటుంబ సభ్యులు ఆర్థిక స్తోమత లేక పోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి విషయాన్ని వివరించారు. తమతో పాటు అనేక మంది ఇలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్పొరేటర్తో మొర పెట్టుకున్నారు. దీంతో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించి వివరాలు సేకరించి ఈ విషయంపై ఆసుపత్రి సూపరిటెండెంట్ను కలిసి రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులు, సిబ్బందిపై తగిన చర్యలుతీసుకోవాలని సూచించారు. వైద్యులను నమ్ముకొని వచ్చే రోగ్లు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వైద్యులు బాధ్యతగా పని చేయాలని లేని పక్షంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాల్సి వస్తుందన్నారు. వీలైనంత వరకు ఇక్కడే మెరుగైన చికిత్స అందించేవిధంగా చూడాలని తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో బిఎన్రెడ్డినగర్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్రెడ్డి, అధికార ప్రతినిధి శరత్కుమార్, నాయకులు జైపాల్రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారులు, సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి** :ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఏప్రిల్ 1, 2 తేదీల్లో నియోజక వర్గ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల విధులు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ అందించి పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆదేశించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, ఎలక్షన్ అడిషనల్ కమిషనర్ మంగతాయారు, ట్రైనింగ్ నోడల్ అధికారి సునంద, డిప్యూటీ కలెక్టర్ అర్చన, జిల్లా స్థాయి శిక్షణ అధికారులు మమత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఆఫ్ సర్జికల్ అంకాలజీ,యూఎస్ఏ 2024 వార్షిక సమావేశంలో ప్రసంగించనున్న బసవతారకం మెడికల్ డైరెక్టర్ డా. టి సుబ్రహ్మణ్యేశ్వర రావు

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; డా. టి సుబ్రమణ్యేశ్వర రావు, మెడికల్ డైరెక్టర్, ఛీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారిని తమ 2024 వార్షిక సమావేశంలో ప్రసంగించాలని ప్రత్యేక ఆహ్వానం అందుకొని అరుదైన గౌరవం సాధించారు. డా. టి యస్ రావు లాన్సెట్ వారి గ్లోబల్ ఆంకాలజీ కమిషన్ అంబాసిడర్ గా క్యాన్సర్ శస్త్ర చికిత్సా పద్ధతులను మెరుగుపరచడం, విస్తరించడానికి చేసిన కృుఎషిని గుర్తించి తమ 2024 వార్షిక సమావేశంలో దక్షిణాసియా దేశాలలో క్యాన్సర్ సర్జన్స్ కు శిక్షణ అన్న అంశంపై ప్రసంగించాలన్న అరుదైన గౌరవాన్ని సొసైటీ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ, యూఎస్ఎ వారు అందించారు. ఆహ్వానం మేరకు జార్జియా వరల్డ్ కాంగ్రెసు సెంటర్, అట్లాంటా నగరం, జార్జియా రాష్ట్రంలో జరిగిన 2024 వార్షిక సమావేశంలో ప్రసంగించిన డా. టి యస్ రావు దక్షిణాసియాలో క్యాన్సర్ సర్జన్స్ కు అవసరమైన శిక్షణా పద్ధతులను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన పలు చర్యలను వివరిస్తూ ఈ విషయంలో తన అనుభవాలను పంచుకొన్నారు. శిక్షణ విషయంలో ప్రాంతీయ సహకారం ఎంతో అవసరమని, సరిహద్దులకు సంబంధం లేకుండా శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కి వక్కానించారు. దక్షిణాసియా దేశాలలో ఇలాంటి శిక్షణ అందించడంలో భారత దేశం కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా నానాటికీ పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృుఎష్ట్యా మహమ్మారిపై పోరాటానికి సరిపోయేలా ప్రపంచ వ్యాప్తంగా ఏకీకృుఎత శిక్షణా పద్ధతులను, సిలబస్ ను ఉపయోగించాల్సిన అవసరాన్ని గుర్తించాలని సూచించారు.ఇలా సొసైటీ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ, యూఎస్ఏ లాంటి సంస్థ యొక్క వార్షిక సమావేశంలో పాల్గొని ఉపన్యసించి ఇంతటి అరుదైన గౌరవాన్ని సాధించిన డా. టి యస్ రావు ను నేడు హాస్పిటల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కు చెందిన వైద్యులు, సిబ్బంది అభినందించారు. అనంతరం సొసైటీ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ వారి 2024 వార్షిక సమావేశంలో పాల్గొన్న వైద్యులు డా. కె వి వి యన్ రాజు, డా. సృుఎజన్ శుక్లా, డా. బి మధునారాయణ లను కూడా అబినందించారు.



# వీధి వ్యాపారులపై జిహెచ్ఎంసి ప్రతాపం

**మొదటి పేజీ తరువాయి** :పూలు, పండ్లను అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వీరిని వీధి వ్యాపారులుగా కొనసాగిస్తూ జిహెచ్ఎంసి అధికారులు గతంలో గుర్తింపు కార్డులను కూడా అందజేశారన్నారు. కానీ నేడు మున్సిపల్ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా షాపూర్ నగర్ మున్సిపల్ షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులోని తోపుడు బండ్లు, రోడ్డు పక్కన ఉన్న దుకాణాలపై విచక్షణారహితంగా దాడులు నిర్వహించి సామాగ్రిని, తోపుడు బండ్లను విరగొట్టి నానా హంగామా చేశారని, సదరు అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు పునరావృుఎతమైతే వీధి వ్యాపారుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రెటరీ సిద్ధిక్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ప్రభుదాస్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లు పరిష్కారానికి సహకారం అవసరం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి సహకారం అవసరమని 'బియాండ్ బౌండరీస్ ఇంటర్ డిసిప్లినరీ సొల్యూషన్స్ ఫర్ గ్లోబల్ ఛాలెంజెస్' అనే థీమ్తో మహీంద్రా విశ్వవిద్యాలయం టీఈడీఎక్స్ ఇటీవల నిర్వహించిన ఈవెంట్లో వక్తలు ఉద్ఘాటించారు. ఇది రెండో ఎడిషన్. ఈ ఈవెంట్కు ప్రపంచంలోని సమస్యలపై వినూత్న విధానాలను అన్వేషించడానికి విభిన్న శ్రేణి స్పీకర్లు హాజరయ్యారు. ఇది ప్రపంచం డైనమిక్ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. వాతావరణంలో మార్పులు, సాంకేతిక అంతరాయం, సామాజిక ఆర్థిక అసమానతలు తదితర సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడానికి ఆయా విభాగాలలో సహకారం తాలూకా అవసరాన్ని చెబుతుంది. టీఈడీఎక్స్ మహీంద్రా విశ్వవిద్యాలయం ఆలోచనాపరులు, కలలు కనేవారు, నాయకులు, వివిధ రంగాలకు చెందిన ఆవిష్కర్తలు దృుఎక్కోణాలను పంచుకోవడానికి ఒక వేదికగా పని చేసింది. ఈ కార్యక్రమంలో డ్రైవ్ ఆన్ మై ఓన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అనితా శర్మ, స్టోరీటెల్లర్, టీచర్ టెల్లింగ్ టేల్స్ డెవలపర్ డాక్టర్ అంకిత్ ద్వివేది, ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ స్థాపకుడు, ప్రిన్సిపాల్, మేనేజింగ్ డైరెక్టర్ అశ్వనీ కుమార్ పృుఎథ్వీవాసి, స్థాపకుడు, ప్లే2 ట్రాన్స్ఫార్మ్ గ్రూప్, క్యూరేటర్, ఇండియాస్ బుక్ ఆఫ్ డ్రీమ్స్ డాక్టర్ అవినాష్ ఝూంగియాని, రచయిత, ఆవిష్కర్త, ప్రాక్సీ పుల్కిత్ అహుజా, ఎమర్జింగ్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ దుద్దు, యువర్డోస్ట్ ఫౌండర్, సీఈవో రిచా సింగ్, ఫుల్ స్టాక్ బ్లాక్చెయిన్ డెవలపర్ మరియు ఫౌండర్, ఫోర్జ్వైజ్ శృుఎతి మంతెన తదితరులు పాల్గొన్నారు. వీరంతా విద్య నుంచి కళ, కథలు చెప్పడం, ఆవిష్కరణలు, మానసిక ఆరోగ్యం, బ్లాక్చెయిన్ టెక్నాలజీ వరకు అనేక రకాల అంశాలపై తమ నైపుణ్యాన్ని పంచుకున్నారు.



కాప్రా, మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈ సి నగర్ లో మంగళవారం భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటెల జమున వివిధ కాలనీల మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలలో చేసినటువంటి అనేక సంక్షేమ పథకాలను వారికి వివరించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుండి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మహిళల ను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డినాదం, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎస్సీ సెల్ పబ్లిసిటీ కన్వీనర్ కొమ్ము నరసింహ రావు , మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి కే నాగమణి , చర్లపల్లి మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రకళ గారు చర్లపల్లి డివిజన్ మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు జ్యోతి రెడ్డి , కళావతి , రమాదేవి , చిన్న చర్లపల్లి సమాఖ్య అధ్యక్షురాలు దొమ్మాట కల్పన, బాలమణి , సబితా రెడ్డి ,ఉప్పల అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్ , రేగొండ వెంకటేశ్వర్లు, హరినాయక్ లు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రుద్ర కన్‌స్ట్రక్షన్‌పై చర్యలు ఏవి..? బిజేపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ లో ప్రగతి నగర్ నందు రుద్ర కన్స్ట్రక్షన్ పి నవీన్ కవిత అనుచరుడిని అంటూ 17 అపార్ట్మెంట్ల నిర్మాణానికి తప్పుడు బైసర్వే నెంబర్లతో అనుమతులు పొందడమే కాకుండా టీడీఆర్ అనుమతి అంటూ అదనవు అంతస్తుల నిర్మాణం (ఎస్+5), ఇరిగేషన్ నాలా ఎన్ఓసి లేకుండానే నిర్మాణం, రోడ్డు కబ్జా, ప్రతి అపార్ట్మెంట్ సరైన సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం, అన్ని అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ అపార్ట్మెంట్ నిర్మాణంపైచ ర్యలు తీసుకోకపోవడంపై మంగళవారం స్థానికులతో కలిసి బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ నిరసన తెలిపి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెంపాటి నవీన్ అనే వ్యక్తి నిజామాబాదులో 500 విల్లా నిర్మాణం నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుబంధంతో నిజాంపేట్ లో అడ్డదొడ్డంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందడమే కాకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం వల్లనే ఇలాంటి అక్రమ అంతస్తుల నిర్మాణం పెరిగిపోతుందన్నారు. అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ కమ్యూనిటీ లాగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇరిగేషన్ అనుమతి లేకుండా నాలాపై అపార్ట్మెంట్ల నిర్మాణం, రోడ్డు కబ్జా, ప్లాట్ నెంబర్ ఉన్న తప్పుడు ప్లాట్ నెంబర్ తో బై సర్వే నెంబర్లతో అనుమతులు నిజాంపేట్ కార్పొరేషన్ నుంచి ఇవ్వడంపై ఫిర్యాదు చేసి 20 రోజులు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కవిత అనుచరుడని పేరు ఉండడం వల్లనే ఇవన్నీ సాధ్యమయ్యాయని, ఇప్పటికైనా రోడ్డు కబ్జా, ఇరిగేషన్ నాలా ఎన్వోసీ లేకపోవడం, బై సర్వే నెంబర్లతో తప్పుడు అనుమతులు, టిడిఆర్లో అవకతవకలపై అలాగే కవిత అనుచరుడు అయినా పి. నవీన్ కు చెందిన రుద్ర కన్స్ట్రక్షన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటలిజోల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, సీనియర్ నాయకులు హనుమయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# నిస్వార్థ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం : కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థ కార్యకర్తలే బలమని, వారందరూ సమిష్టి కృాఎషితో పనిచేస్తే మల్కాజ్గిరి ఎంపీ స్థానాన్ని సులభంగా కైవసం చేసుకోవచ్చని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ అన్నారు. మంగళవారం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నష్టపోతుందని తెలిసినా ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియమ్మదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలలో ఇప్పటికే కొన్నిటిని అమలు చేసి ప్రజల మన్ననలను పొందుతోందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కృాఎషి చేయాలన్నారు.



## కూచిపూడి నాట్య గురువు డా. ఎస్.పి. భారతిని కీర్తి పురస్కారంతో ఘనంగా సత్కరించిన తెలుగు విశ్వ విద్యాలయం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః న్యూఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీలో గత ఏడాది కాలంగా కొనసాగుతూ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో గత 42 సంవత్సరాలుగా కూచిపూడి నాట్యరంగంలో తనదైన శైలీలో తన ప్రతిభను చాటిచెప్పడమేగాక, ఏందరేందరో కళాకారులను కూచిపూడి నృతంను నేర్పించి, కళాకారుల,కళాభిమానుల హృదయాల్లో చెరగనిముద్రను సంపాదించుకున్న ప్రముఖ కూచిపూడి నాట్య గురువు,కళారత్న- లయన్ డా. ఎస్.పి. భారతిని గత కొన్ని రోజుల క్రితం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంవారు ప్రత్యేకంగా ఆమెను కు "కీర్తి పురస్కారం " అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జ్యూడిషియ్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్,తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్‌రావు,యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. భట్టు రమేష్‌ల చేతులమీదుగా నాట్య గురువు,కళా రత్న డా. ఎస్.పి. భారతి తెలుగు యూనివర్సిటీ తరపున "కీర్తి పురస్కారం" అవార్డును అందుకున్నారు. అనంతరం డా. ఎస్.పి. భారతి మాట్లాడుతూ కూచిపూడి నాట్య రంగంలో తనకు 42 సంవత్సరాలు అనుభవం ఉందని, ఈ 42 ఏళ్ళ నాట్య జీవిత మజీలీలో తాను ఎన్నో సమస్యలను ఏదుర్కొని, తాను ఇంతటి స్థాయికి ఏదిగానని, నాట్య రంగంలో ప్రతిభకు తగ్గ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుంచి పురస్కారాలు రాలేనంత మాత్రాన ఏమాత్రం నిరాశకు గురికావద్దని,తనలో దాగిఉన్న ప్రతిభకు ఏప్పటికికైనా తగిన న్యాయం దక్కుతుందని, అందుకు ఉదాహరణయే తనను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంగీత నాటక అకాడమీలో తెలుగు రాష్ట్రాలనుంచి అకాడమీలో ప్రత్యేకంగా సభ్యురాలిగా నియమించిందని ఆమె గుర్తు చేశారు. ఈ అకాడమీలో సభ్యురాలిగా ఏంపిక విషయంలో ఎన్నో పరీక్షలు నిర్వహించారని, తాను అన్ని పరీక్షల్లో నె గ్గడంవల్లనే, ప్రస్తుతం ఈ అకాడమీలో సభ్యురాలిగా కొనసాగుతూ సంగీత నాట్య అకాడమీ పేరు,ప్రతిష్టలను చాటిచెప్పెందుకు ప్రత్యేకంగా తాను నిరాశ,నిస్పృహలో బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్న వయస్సు పైబడిన సగటు కళాకారులనుకల్సి, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చి,వారి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తున్నానని ఆమె చెప్పారు. తాను నేడు తెలుగు రాష్ట్రంనుంచి ఏకంగా దేశ రాజధాని ఢిల్లీ స్థాయికి చేరడంలో, తనకు నృత్యపు నడకను నేర్పించిన కూచిపూడి నృత్యంకు,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం బృందానికి తాను జీవితాంతం రుణపడి ఉంటానని,యూనివర్సిటీ రుణంను ఏప్పటికి మర్చిపోనని ఆమె చెప్పారు. లాలాగూడ రైల్వే స్టేషన్ వివేక్‌నగర్‌లోని తన నివాసంలో పెండ్యాల నృత్య భారతి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీని స్థాపించి,నేడు ఎంతో మంది కళాకారులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పించి, కూచిపూడి నృత్యానికి ప్రాణం పోస్తున్నట్లు డా. ఎస్.పి. భారతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని సంగీత నాటక అకాడమీ సభ్యురాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూచిపూడి నాట్య రంగానికి తాను చేస్తున్న కృషిని గుర్తించి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీవారు తనను,కీర్తి పురస్కారం అవార్డుతో సత్కరించినందుకు ప్రత్యేకంగా తెలుగు విశ్వవిద్యాలయంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. ఎస్.పి. భారతి తెలిపారు.

# మోతీనగర్‌లో పోలీసులు వాహనాల తనిఖీ



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. రాబోవు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను క్షణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ మేరకు మోతీనగర్‌లో ఎస్ఆర్‌నగర్ ఏసీపి వెంకటరమణ ఆద్వర్మంలో ఇన్స్‌పెక్టర్ వీర శేఖర్, సిబ్బంది మంగళవారం వాహానాల తనిఖీ చేపట్టారు. కార్లతో పాటు, మెటీరియల్ తరలిస్తున్న వాహానాలను సైతం క్షుణంగా తనిఖీ చేశారు. సరుకుల వివరాలు, బిల్స్, స్కానింగ్ సీల్ తదితర వివరాలను డ్రైవర్లను అడికి తెలుసుకొని అనుమానస్పదంగా ఏమీ లేకపోవడంతో పంపించి వేశారు. బోరబండ కూడలిలో డిటెక్టివ్ ఇన్‌పెక్టర్ భూపాల్ గౌడ్ ఆద్వర్యంలో ద్విచక్ర వాహనాలు అలాగే కార్లను తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని వాటిని స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీలో ఎస్సైలు తుల్జారాం నాయక్, నాగుల్ మీర, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూయార్క్‌లో పేరిణి నాట్య ప్రదర్శనలో పాల్గొన్న తెలంగాణ కళాకారులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహా శివరాత్రి, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాస్త్రీయ నృత్యం పేరిణి నాట్యాన్ని మొదటి సారిగా అమెరికా న్యూయార్క్‌లో ప్రదర్శించే అవకాశం కల్పించి పేరిణి నాట్యాన్ని న్యూయార్ట్ టైమ్స్ స్క్వేర్‌లో పరిచయం చేయించిన నైట్టా ప్రెసిడెంట్ వాణి సింగిరికొండకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో గురువు పేరిణి సందీప్ ప్రదర్శనలు ప్రదర్శించి తెలంగాణ ఖ్యాతిని పెంచుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి పేరిణి నాట్యాన్ని నేర్చుకొని చిన్న చిన్న ప్రదర్శనలు చేసుకుంటూ దేశ విదేశాల్లో సైతం ప్రదర్శించే స్థాయికి ఎదిగారు. ప్రదర్శనలో పాల్గొన్న వారిలో పేరిణి నాట్య కళాకారులు పేరిణి కిరణ్, పేరిణి రోహిత్, పేరిణి ఇంద్రజ, పేరిణి అభినయ తదితరులు ఉన్నారు.

## జియాగూడలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులచే జనరల్ ఏలక్షన్స్-2024 ర్యాలీ నిర్వహించిన బల్దియా కార్వాన్ సర్కిల్ ప్రతినిధులు.




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బల్దియా కార్వాన్ సర్కిల్ యు.సి.డి. సి.డి.ఓ. లలితకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జియాగూడలోని గౌతమ్ మాడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే జనరల్ ఏలక్షన్స్ -2024 స్వీప్ అక్టివిటీ 5కె రన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ పురవీధులగుండా జియాగూడ కమేళా బై పాస్ రోడ్డువరకు కొనసాగింది. ఈ ర్యాలీలో బల్దియా సర్కిల్ అధికారులు,సానిటేషన్ సిబ్బంది,పాఠశాల టీచర్లు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో

# గెలిపించడమే లక్ష్యంగా చేసుకోవాలి

### నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించడమే లక్ష్యంగా చేసుకోవాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. మంగళవారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి పోయిన సారి ఎన్నికలలో రేవంత్ రెడ్డిని గెలిపించి, నేడు ముఖ్యమంత్రి కావడానికి దోహద పడ్డారని, ఇప్పుడు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని రెట్టింవు ఉత్సాహంతో పని చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డి పార్టీ అధిష్ఠానంకు ఇచ్చిన మాట నిలబెట్టే బాధ్యత అందరిపైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వర రావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కె ఎం ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు జ్యోత్స్నా శివారెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కామ్రేడ్ ధర్మ భిక్షం వర్ధంతి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ సాయుధ పోరాట యోధులు పేదల పాలిట కల్ప వృాఎక్షం కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబడి పాండురంగ చారి వి.సీ.కే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాసు లు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం కామ్రేడ్ ధర్మబిక్షం 13వ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలో ని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకులు ఎస్వి రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాండురంగ చారి జిలకర శ్రీనివాస్ హాజరై ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి వృాఎత్తి దారులకు అండగా నిలిచి వారి హక్కులను సాధించేవరకు ఉద్యమించారని ,వారి ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను, వి సి కె పార్టీ నాయకులు మచ్చ దేవేందర్, చెరుపల్లి ఆనంద్, మల్లాపురం వెంకటేష్ యాదవ్, వర్కర్స్ పార్టీ నాయకులు మమ్మద్ ఇస్మాయిల్ ,వగ్రే ఇస్తారి మునుకుంట్ల మురళి, విజయలక్ష్మి, పురుషోత్తం చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు ఫీజును తగ్గించాలి

### •33 జిల్లాల్లో టెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి •ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు ఫీజును తగ్గించాలని, ఫీజు తగ్గింపు ప్రకటన తరువాతే దరఖాస్తులను తీసుకోవాలని,33 జిల్లాల్లో టెట్ పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో టెట్ మరియు రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎం. రాధ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ... విద్యాహక్కు () చట్టం ప్రకారం, జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి () రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం నిర్వహించే పరీక్షలో అభ్యర్థి ఉత్తీర్ణత సాధిస్తేనే డిఎస్సి రాయడానికి అర్హులు అనే నిబంధనల మేరకు గత ప్రభుత్వంలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' నిర్వహించారన్నారు. ఇప్పుడు టెట్ పరీక్ష దరఖాస్తు ఫీజు పెంపుతో పేద, మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో టెట్ ఒక పేపరు దరఖాస్తు ఫీజు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఫీజుగా ఉండేదని అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం టెట్ పేపర్1కు రూ.1,000, రెండు పేపర్ల ఫీజును రూ.2,000 పెంచడం సరికాదని అన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని అధికారులు ప్రకటించారని, దీనివల్ల మిగతా జిల్లాల అభ్యర్థులకు దూరభారంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులెదుర్కొంటారని అన్నారు. మొత్తం 33 జిల్లాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అసలే నిరుద్యోగం, పలు పాఠశాలల్లో నామమాత్రపు వేతనముతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఉపాధ్యాయులు, మెగా డిఎస్ సి మీద ఆశలు పెంచుకొని, కోచింగ్ సెంటర్ల వెంటపడి కష్టపడి చదువుదామని అనుకుంటున్న సమయంలో ఈ ఫీజు వారికి భారంగా తయారైందని వారు ధ్వజమెత్తారు. అసలే డిఎస్సి మెటీరియల్ ప్రైవేట్ ఎడిషన్ రేట్లు విపరీతంగా పెరగడం, విపరీతమైన పోటీ అయినప్పటి ప్రయత్నం చేస్తున్న నిరుద్యోగులకు, మధ్యతరగతి వారికి ఈ ఫీజు భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రవేశ పరీక్షల రుసుములు గతంలో కంటే తగ్గుతాయని భావించిన నిరుద్యోగులు నోటిఫికేషన్ చూసి నిరాశ చెందారన్నారు. అధిక ఫీజులు లేకుండా పోటీపరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిందని, ఇప్పుడు పెద్దమొత్తంలో ఫీజులు నిర్ణయించడం వలన నిరుద్యోగులు అసంతృాప్తితో ఉన్నారన్నారు. ఏడు లక్షల మంది నిరుద్యోగుల సమస్యను పరిగణనలోకి తీసుకుని పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్ పాల్గొన్నారు.

## సఫారీ కిడ్‌లో హోలీ సంబురాలు





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంద్రధనస్సు రంగులతో చిన్నారులు ఆటపాటలకు వేదికైంది సఫారి కిడ్ ఫ్రీ స్కూల్. హోలీ పండుగను పురస్కరించుకొని నానక్ రామ్ గూడ లోని సఫారీ కిడ్ ఫ్రీ స్కూల్ హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ గున్న సాహితీ రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడా ఈ స్కూల్ లో భారతీయ సంస్కృాఎతి సంప్రదాయాలను చిన్నప్పటి నుండే చిన్నారులకు అలవాటు చేయడం తమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. హోలీ వేడుకల్లో భాగంగా ఫ్లవర్ హోలీ, బెలూన్ ప్లే, హోలీ కార్డ్ మేకింగ్, వాటర్ ప్లే, సంగీతానికి అనుగుణంగా చిన్నారుల డ్యాన్సులు నిర్వహించామని తెలిపారు. ఈ వేడకల్లో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ రాజీవ్ గాంధీ నగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో పిల్లలు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల ఆస్తుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

### నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేసిన నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు.గతం లో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఉన్నప్పుడు క్రైస్తవుల ఆస్తులు పరిరక్షణ చట్టం పై ఒక జీవో రిలీజ్ చేయడం జరిగింది.జీవో జారీ అయిన తర్వాత ఒక ముసాయిదాని సమర్పించబడింది.కానీ దురదృాఎష్టవశాత్తు ఆ మూసాయిద్ద ని మెయిన్ లైన్ లో అధినేతలు అంగీకరించలేదు చర్చిలు క్యాదెలిక్ బిషప్ లు ఈ చట్టాన్ని తీసుకురావొదు అనే దురుదేశం తో అపడం జరిగింది. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ గారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ క్రైస్తవ పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసిన నేషనల్ క్రిస్టియన్ ర్డ్ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు చేశారు.

# వెండితెరపై వెలగాల్సిన విలువైన నాటకాలు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః ఈ మధ్య కాలంలో ప్రముఖుల జీవితాలను నాటకాలుగా మలిచి ప్రజల్లోకి తీసుకువెళ్లి తన సత్తా చాటుకున్న రచయిత దర్శకుడు భాస్కరుని సత్య జగదీష్ నామిత్రుడు అని చెప్పుకోవడానికి ఓ సద్విమర్శకుడిగా గర్వ పడతాను. కారణం జీవితంలో అతడు కొన్ని అనుకున్నవి సాధించాడు. ఈ మధ్య కాలంలో అతను చేసిన సాహసాలు వింటే ఆ విషయం అర్ధమవుతుందని రచయిత, కళాకారుడు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ రచయిత, దర్శకుడు అయిన భాస్కరుని సత్య జగదీష్ గురించి మూర్తి తన మనసులో మాటను సూర్యతో పంచుకున్నారు. మహానుభావుల జీవితాలను నాటకాలుగా మలచడమంటే ఆషామాషి వ్యవహారం కాదని, అత్యంత సాహసోపేత ప్రక్రియ అన్నారు. ఏమాత్రం అటు ఇటు అయినా అభిమానుల ఆగ్రహానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఒక విధంగా కత్తి మీద సాము చేయడం లాంటిదే. కానీ మిత్రడు జగదీష్ అలాంటి సాహసాలు చేసి విజయాలు మూట కట్టుకున్నాడు. సామాజిక సమస్యలను ఇతి వృత్తాలుగా తీసుకొని తక్కువ మంది కళాకారులతో నాటక పరిషత్తులలో పాల్గొని బహుమతులను గెలుచుకునే విధంగా నాటకాలు రాయమని సలహా ఇచ్చాను. మరో మిత్రుడు నాటకాల మీద పెట్టే ఖర్చుతో కమర్షియల్ ఎలిమెంట్స్ తో షార్ట్ ఫిలిమ్స్ తీస్తే సినిమాల్లో ప్రవేశించే అవకాశం ఉంటుందని సలహా ఇచ్చాడు. అలాంటి సబ్జెక్టుల మీద రాసే రచయితలు చాలా మంది ఉన్నారు. నాలాంటి సీనియర్ సిటిజన్ ఈ బాధ్యత తీసుకోకపోతే ఇంకెవరు తీసుకుంటారు. ఇది నామిత్రుని సమాధానం డబ్బు, పరపతి లేని నీలాంటి వాళ్ళు ఇలాంటి బృహత్కార్యాలు చేపట్టడం అసాధ్యమని అంటే, అవి లేక పోయినా తన సంకల్పం గొప్పదని నమ్మి కృషి పట్టుదలతో సాగిపోయి, తన అనుకున్నది సాధించాడు. నిజానికి అతడు ఈరోజు రూపొందించిన నాటకాలన్ని ఒకప్పుడు సినిమాలుగా తీయాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. కానీ అసంతృప్తి పడకుండా నేడు నాటకాలుగా మలిచి తన కోరికను తీర్చుకున్నాడు. కొత్తగా జె మ్యూజిక్ వ్లాగ్స్ ( ఒ క్షఖిఐఇ గబైఎఖి ) అని ఒక యూ ట్యూబ్ ఛానల్ ప్రారంభించి తన నాటకాలను అన్నింటిని అందులో అప్లోడ్ చేసి ప్రజల వద్దకు తీసుకువెళుతున్నాడు. సినిమాల కంటే టీవీ, సీరియల్స్ కంటే కూడా నాటకాలు గొప్పవని భావించి,రచించి, దర్శకత్వం వహించినందుకు ఇప్పుడు వొకింత గర్వంగా కూడా ఫీల్ అవుతున్నాడు. ఎవరూ చేయలని పనిని చేసి విజయం సాదించినపుడు ఆమాత్రం



గర్వం కూడా మనిషికి ఆభరణంగానే అమరుతుందని తాను భావిస్తున్నట్లు మూర్తి వివరించారు. సత్య జగదీష్ ఇంతవరకు ఘంటసాల, కత్తి కాంతారావు, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి....ప్రదర్శించబోయే నాటకం గాన గంధర్వుడు, ఎస్పీ బాలసుబ్రమణ్యం. ఏమిటయ్యా వాళ్ల గొప్పదనం అంటే ఘంటసాల పాటలు విని ఆనందించానని, కాంతారావు జీవితం కనువిప్పు కల్గించిందని, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గాత్రం పవరశుద్ధి చేసిందని అందుకే వారి పట్ల కృతజ్ఞతా భావంతో వారి గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటేబాధ్యతను సత్య జగదీష్ నెత్తిన వేసుకున్నాడని, నాటకాన్ని బ్రతికించేందుకు కంకణం కట్టుకున్నాడని, పేద సురభి కళాకారులకు చేయూతనివ్వడానికి నడుం కట్టాడని వివరించారు. డబ్బు, స్టేటస్ లేని సత్య జగదీష్ 30 సురభి కళాకారులతో 30 ప్రదర్శనలు ఇవ్వడానికి కారణం అతని ధృఢ సంకల్పంతో పాటు కృషి పట్టుదల తోడైందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కార్యక్రమాల నిర్వహణలో అతడు పడ్డ కష్టం గురించి నష్టం ఏమాత్రం పట్టించుకోడు. గొప్ప వాళ్ల జీవిత చరిత్రలను ఈ తరానికి తెలిపే కార్యక్రమాలకు సహకరించవలసిన బాధ్యత ప్రభుత్వాలకి, కళా పోషకులకు, కళాభిమానులకు, కళా సంస్థలకు ఎంతో ఉందని ఈ సందర్భంగా మూర్తి ఆకాంక్షించారు. ముగ్గురి ప్రముఖుల జీవితాలను అద్భుతమైన నాటకాలుగా మలచిన రచయిత, దర్శకుడు నా మిత్రడు భాస్కరుని సత్య జగదీష్‌కు, అలాగే అత్యద్భుతంగా నటించి నాటకాలకు ప్రాణం పోసిన శ్రీ సాయి సంతోషి నాట్య మండలి స్టేషన్ ఘన్‌పూర్ సురభి కళాకారులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలియజేశారు.

## కార్మిక, కర్షక, విద్యార్థి, గౌడకులస్థుల సమస్యల పరిష్కారానికి ధర్మభిక్షం అలుపెరగని పోరాటాలు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం కార్మిక, కర్షక, విద్యార్థి, గౌడ కులస్థుల సమస్యల పరి ష్కా రానికి అలుపెరగని పోరాటాలు చేశారని ప్రజా సమస్యల పరిష్కార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ కృాఎషిచేయాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండల పరిధి భగత్ సింగ్ ఫేజ్-1లో ప్రజాసమస్యల పరిష్కార సమితి ఆధ్వర్యాన ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గోపాల్ పూలమాలలు వేసి, నివాళు లర్పిం చారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ... ధర్మ భిక్షం పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి ఆయన జీవితమంతా ప్రజా పోరాటాలతోనే గడి చిందని గుర్తుచేశారు. గ్రామీణ పేదలు, అసంఘటిత రంగ కార్మికుల హక్కులకోసం ఉద్యమించారని తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం 1952లో తొలి సారిగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు సూర్యాపేట నియోజకవర్గంనుండి అత్యధిక మెజార్టీతో గెలి పించారని చెప్పారు. ఆ తర్వాత 1957లో నకిరేకల్ ఎమ్మెల్యేగా, 1961, 1966లో నల్లగొండలో రెండుసార్లు ఎంపీగా విజయం సాధించి, గల్లీ సమస్యలను ఢిల్లీ దాకా విని పించిన మహనీయుడు ధర్మభిక్షం అని కొని యాడారు. ధర్మభిక్షంకు నివాళులర్పించిన వారిలో సమితి నాయకులు మహబూబ్, రేకల శ్రవణ్ కుమార్, రేకల సంపత్ కుమార్, మహ్మద్ జాయిద్, పీ ప్రసాద్, రంజిత్, నాగమ్మ, పూలమ్మ, కళావతి తది తరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ రేవంత్ రెడ్డిని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన ఏకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

### 3 లక్షల ఓట్ల మెజారిటీతో

## చేవెళ్ల పార్లమెంట్ బిజెపి గెలుస్తుంది

### చేవెళ్ల బిజెపి అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని దోమ మండలం మోత్కుర్ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దోమ మండలంలో ఉన్న ప్రతి గ్రామం 5 సార్లు తిరిగిన, ఇప్పుడు ఉన్న కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదు. ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైతే పార్టీ నుండి తీసుకొని రంజిత్ రెడ్డి గారిని అభ్యర్థిగా ప్రకటించినప్పుడే బిజెపి గెలువు ఖాయం అయింది. కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే .. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతి కిరణ్ గౌడ్, మండల అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ ప్రభారి పోరెడ్డి నరసింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, అయినవురం యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, యువ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ, .. రాజు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః1979 ప్రత్యక్ష నియామక విశ్రాంత జూనియర్,సీనియర్ ఇన్‌స్పెక్టర్ల ఆత్మీయసమావేశం రవీంద్రభారతలో జరిగింది. కే.అనిల్‌కుమార్,పీ.బిక్షపతి సమావేశాన్ని సమన్వయం చేసారు. మొత్తం 25మంది ప్రతినిధులు వివిధ జిల్లాల నుండి హాజరయ్యారు. ప్రస్తుత ఉద్యోగులకు దిశానిర్దేశం చేసారు.తమ అనుభావాలను పంచుకున్నారు సహకార రంగ అభివృద్ధికి తగు సూచలను చేసారు.సంఘం పనితీరు మెరుగుదలకు కావాల్సిన విధివిధాలను ఆధునీకరించాలని తెలిపారు.

# ప్రశ్నించే గొంతునవుతా పార్లమెంట్‌కు పంపించండి

## పట్నం సునీతా మహేంధర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతున్నవుతానని, మహిళాగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నియోజకవర్గ ఇంఛార్జ్ కొలన్ హన్మంత రెడ్డి ఆధ్వర్యంలో బి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృఎత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృఎద్ధికి కోసం కృఎషిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఓ ఇంటిని మహిళా ఎంత చక్కబెడుతుందో 15 సంవత్సరాల ప్రజా జీవితం అనుభవంతో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజాయితీగల సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలువనిచ్చారు. విద్యావంతులు, మహిళలు, వ్యాపారులు కార్మికులు, రైతులు సునీతారెడ్డి లాంటి నాయకురాలని గెలుపించుకుంటే ఎప్పటికి అందుబాటులో ఉంటారని అన్నారు. ఒక మహిళను అభ్యర్థిగా నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి, గెలిపించి మహిళాశక్తి ని నిరూపించలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృఎద్ధి కార్యక్రమాలు నిజమైన లబ్దిదారులకు సక్రమంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి గెలవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కే యం ప్రతాప్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కోలియోసిస్ కేసులో అరీట్ హాస్పిటల్స్ మల్టీడిసిప్లినరీ ఇంటర్వెన్షన్



మాదాపూర్,మేజర్ న్యూస్ : స్కోలియోసిస్, విన్నముక యొక్క చిక్షత, భారతదేశంలోని జనాభాలో దాదావు 7–10% మందిని ప్రభావితం చేస్తుంది. ఈ పరిస్థితి, ప్రబలంగా ఉన్నప్పటికీ, ముఖ్యంగా పిల్లలలో నడవడం. ఎత్తడు మరియు వ్యాయామం చేయడం వంటి రోజువారి కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. వన్నెముక శస్త్రచికిత్సలో ఇటీవలి వుదేగతులు అనేక సందర్భాల్లో విజయవంతమైన చికిత్స ఎంపికలను అందించాయి.ఇవి వివరసంలో, తీవ్రమైన స్కోలియోసిస్ మరియు న్యూరోపై లైప్ ఉన్న 12 ఏళ్ల బాలిక బహుళ సంక్లిష్టతలు ( మరియు నిబడి సమస్యల కారణంగా వైద్య బృఎందానికి ఒక ప్రత్యేకమైన సవాలును అందించింది. ఈ యువతి పరిస్థితి తీవ్రంగా శ్రీణించింది ఆమె శ్వాసం మరియు హాయిగా తిన సామర్థ్యాన్ని ప్రభావితం చేసింది మరియు ఆమె రోజువారీ పనులకు ఆటుకల కలిగిస్తుంది. సంబంధిత రిస్కీల కారణంగా చాలా మంది సర్జన్లు ఆమె కేసును తిరస్కరించారు. అయితే అరీ హాస్పిటల్సేలో, వెన్నముక శస్త్రచికిత్సా విభాగం హెచ్.ఓ.డి. డాక్టర్ వెంకట రామకృఎష్ణ. టి. పితృఎత్వంలోని మల్టీడిసిప్లినరీ బృఎందం సవాలును ఎదుర్కొంది

# కేంద్రప్ర భుత్వ పథకాలకు ఆకర్షతులై బిజెపిలోకి భారీగా చేరికలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేంద్రప్రభుత్వ పథకాలకు ఆకర్షతులై భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరుతున్నందుకు వారికి ధన్యవాదాలు తెలువుతున్నానని, కేంద్రంలో మరోసారి బిజెపి సర్కార్ రావడం ఖాయమని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం మల్లంపేట్ లోని ఎస్ఎంఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట 21 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు బీజేపీ పార్టీలో చేరారు. మల్లంపేట్ 21 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండిగూడెం గణేష్, గాండ్ల బాలరాజు, కొండా శ్రీకాంత్ మరో 200 మంది బీజేపీ లో చేరగా, వారికి ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డా.ఎస్ మల్లారెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, కౌన్సిలర్ రాజిరెడ్డి, మల్లేష్ యాదవ్, గోనె మల్లారెడ్డి, అతిష్ బాబు, నర్సింగ రావ్, శ్రీనివాస్ గౌడ్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏఎస్ రావు నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తులసీ కృఎష్ణవేణి(45) మంగళవారం ఉదయం మృఎతి చెందారు. విషయం తెలుసుకున్న టీఎస్ యుటిఎఫ్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పి. చంద్రశేఖర్ రావు, జి.కృఎష్ణ, ఎం.కృఎష్ణమూర్తి, గొట్టే కనకయ్య, శ్రీధర్, యాదగిరి,లలిత, కవిత, సులోచన, శేఖర్, నిరంజనీ, శ్రీదేవి,లక్ష్మినరసమ్మ, అన్నపూర్ణ, శరత్కల తదితరులు మృఎతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృఎతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృఎతరాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. జనగామ జిల్లా బచన్నపేట మండలం కొన్నే గ్రామంలో తులసీ కృఎష్ణవేణి ఉపాధ్యాయురాలుగా పనిచేశారు.

# ఆదరణ హెూమ్ స్కూల్ పిల్లలతో హెూలీని జరుపుకున్న ప్లాట్‌ఫామ్ 65 రెస్టారెంట్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని అతిపెద్ద టాయ్–ట్రైన్–నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్ఫామ్ 65, ఆదరణ హోమ్ స్కూల్ పిల్లలతో రంగుల పండుగ హోలీ జరువుకుంది. ఈ వేడుక ఉత్సాహభరితమైన రంగులు రుచికరమైన ఆహారంతో నిండిపోయింది. సమాజానికి వీలైనంత సంతోషాన్ని పంచాలనే రెస్టారెంట్ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం తెలియజేస్తుంది. ఆదరణ హోమ్ స్కూల్,అనాథ నిరుపేద పిల్లలకు ఆహారం, బట్టలు,ఆశ్రయం విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృఎషి చేస్తుంది. ఈ ఉత్సవంలో , ప్లాట్ఫామ్ 65 ప్రతినిధులు ఆదరణ హోమ్ స్కూల్లోని పిల్లలు సిబ్బందితో కలిసి హోలీ ఉత్సాహంలో భాగంగా రంగులతో ఆడుకుంటూ, రెస్టారెంట్ ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాన్ని ఆస్వాదించారు. ప్లాట్ఫామ్ 65 జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బి నేతృఎత్వంలో.. కమ్యూనిటీకి తిరిగి ఇవ్వడం అవసరమైన వారికి మద్దతు ఇవ్వడం కోసం రెస్టారెంట్ కొనసాగిస్తున్న నిబద్ధతను ఈ కార్యక్రమం నొక్కి చెబుతుంది. దిల్సుఖ్నగర్లోని ప్లాట్ఫామ్ 65 బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాల శ్రీనివాసరావు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఆదరణ హోమ్లోని పిల్లలతో కలిసి హోలీ జరువుకున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నాం అన్నారు. రంగులతో ఆడుకుంటూ, ఆహారాన్ని ఆస్వాదించిన చిన్నారుల ముఖాల్లో ఆనందాన్ని చూశాము. ఇది నిజంగా హృఎదయాన్ని కదిలించింది. మేము సమాజ సేవ యొక్క ప్రాముఖ్యత ను విశ్వసిస్తాము, ఈ వేడుక చిన్నది అయినప్పటికీ మాకు ఆనందాన్ని పంచడానికి ఒక అర్థవంతమైన మార్గం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ఫామ్ 65 ,మేనేజింగ్ డైరెక్టర్ ,వ్యవస్థాపకుడు సద్గుణ్ పాథా మాట్లాడుతూ, ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్లో, మేము అసాధారణ మైన జ్ఞాపకాలను సృఎష్టించడానికి ప్రాధాన్యతనిస్తా మని తెలిపారు. మా చుట్టూ ఉన్న సమాజానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంటాము. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను రూపొందించడం కొరకు మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.ప్లాట్ఫామ్ 65 దాని వినూత్న భావనకు ప్రసిద్ధి చెందింది, ఇక్కడ భోజన ప్రియులు చిన్న రైళ్ల ద్వారా అందించబడే వారి భోజనాన్ని ఆస్వాదిస్తారు, ఇది పిల్లలకుయువకులను హృఎదయపూర్వకంగా ఆకర్షించే ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తోంది. ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్ భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్–నేపథ్య రెస్టారెంట్, రెస్టారెంట్ గుండా నడిచే సంతోషకరమైన బొమ్మ రైలుతో ప్రత్యేకమైన భోజన అనుభవాన్ని అందిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో 11 శాఖలతో, ప్లాట్ఫామ్ 65 దాని కస్టమర్లకు చిరస్మరణీయమైన క్షణాలను సృఎష్టించడానికి కట్టుబడి ఉంది, మంచి ఆహారాన్ని ఉల్లాసభరితమైన వాతావరణంతో మిళితం చేస్తుంది అన్నారు.

### సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..
## సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది .1500 పాఠశాలల నుండి 1,00,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 16 మందికి గోల్డ్ మెడల్స్, 16 మంది ర్యాంకెర్స్ కి 396 డిస్ట్రిక్ ర్యాంకెర్స్ కి, 8 మంది కి ఛత్రలయా పురస్కార్ అవార్డ్స్, 8 మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్రా స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు శ్రీసత్యసాయి నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేయనున్నారు అని సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డా. జి. సతీష్ రెడ్డి,రక్షా మంత్రికి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, సెక్రటరీ డిడి (ఆర్ అండ్ డి )), చైర్మన్ డిఅర్డిఓ,ఎచ్ఈ నికోలాయ్ హ్రిస్టోవ్ యాంకోవ్, భారతదేశానికి రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియాఅంబాసిడర్ అసాధారణ ప్లీనిపోటెన్షియరీ,చంద్రబోస్ ఆస్కార్ అవార్డు గ్రహీత, టాలీవుడ్ గీత రచయిత గాయకుడు పాల్గొనున్నారు.

# నీటి వృధాను అరికడదాం - నీటి పొదుపును పాటిద్దాం

## - సీడ్ స్వచ్ఛంద సంస్థచే - శ్రీ చైతన్య స్కూల్‌లో అవగాహన సదస్సు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రపంచ జల దినోత్స వాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సహకారంతో ఐక్య రాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం – 6 ప్రకారం నీటి సంరక్షణ, వినియోగం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్‌గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో నీటి వృధా జరుగకుండాచూస్తు కాలనీల్లో వాన నీటి సంరక్షణ కోసం ఇంటింట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే విధంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా సంరక్షణ చేస్తామని పిల్లకు చెపుతూ తమ పాఠశాల ఆవరణలో ఉన్న ఇంకుడు గుంత పునర్మిర్మాణం చేపట్టారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ గత సంవత్సరం వర్షపాతం తక్కువ అవ్వడంతో ఈ వేసవిలో నీటి కొరతకు అనుకూలంగా మారందని, అందుకోసం వాన నీటిని వడిపి పట్టి ప్రతి కాలనీలో ఇంటింట ఇంకుడుగుంతలు ఉండేలా చూసు కోవాలని సూచించారు. దీని కొరకు సీడ్ స్వచ్ఛంద సంస్థ నీటి సంరక్షణ వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కాలనీలో ఎండి పోయిన బోర్లు ఉంటె వాటికి సమాంతరంగా ఇంజక్షన్ బోర్ వేస్తే నీటి మట్టం పెరిగి కొరతను తట్టుకోవచ్చని తెలిపారు. డివిజన్ 10 బి మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ నీటిని కృష్ణ గోదావరి బేసిన్ నుండి తేవడానికి 8 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని అంత వ్యయ ప్రయాసాలతో నీటిని తీసుకొస్తున్న తరుణంలో నీటిని కార్లు కడగడానికి, బైక్స్ కడగడం నీటిని వృధా చేయడమే అవుతుందని అందుకోసం కాలనీల వాసులు వేసవిలో నీటి పొదుపు పాటించాలన్నారు. కాలనీల వాసులకు ఎలాంటి నీటి కొరత రాకుం డాచూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌నగర్ దేవాలయం పక్కన ఉన్న ఇంకుడు గుంత పూడిక తీసి పునరుద్ధరణ చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడ్ ఎన్జీఓ సిబ్బంది శ్రీధర్, లోకేష్‌లు పాల్గొనగా కాలనీ వాసులతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.

# పిల్లలలో రుమాటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్న అంకుర హాస్పిటల్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాధారణ అపోహలు ఉన్నప్పటికీ, రుమటాలాజికల్ వ్యాధులు పిల్లలను కూడా ప్రభావితం చేస్తాయి, వారి కీళ్ళు, కండరాలు, చర్మం మరియు అంతర్గత అవయవాలపై కూడా ప్రభావం చూపుతాయి. అయితే, భారతదేశంలో, ఈ సమస్యపై అవగాహన లోపం ఎక్కువగా ఉంది. పాశ్చాత్య దేశాలలో, అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం 1/1000 నుండి 4/1000 వరకు పిల్లలకు ఈ సమస్య ఉన్నట్లు సూచిస్తున్నాయి, భారతదేశంలో, ఎపిడెమియోలాజికల్ డేటా కొరత ఉంది. అయినప్పటికీ, దాదాపు 1.3 మిలియన్ల మంది పిల్లలు జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్ మరియు 200,000 మంది సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ తో బాధపడుతున్నారని అంచనాలు సూచిస్తు న్నాయి.చాలా వరకూ పరిస్థితులు పెద్దవారిని కూడా ప్రభావితం చేస్తున్నప్పటికీ, రుమాటిక్ వ్యాధులతో బాధపడుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. చికిత్సకు ఈ రోగుల ప్రత్యేక అవసరాలను అర్థం చేసుకునే పీడియాట్రిక్ రుమ టాలజీ నిపుణుల నైపుణ్యం అవసరం. దురదృాఎష్టవశాత్తూ, భారతదేశంలో, అవగాహన లేకపోవడం వల్ల కోలుకోలేని నష్టం ఇప్పటికే సంభవించిన తర్వాత రోగ నిర్ధారణలు తరచుగా జరుగుతున్నాయి. ఈ ఆలస్యమైన రోగనిర్ధారణ, యువ రోగులకు అధ్వాన్నమైన ఫలితాలకు దారితీస్తుంది, వారి పెరుగుదలను ప్రభావితం చేస్తుంది మరియు శాశ్వతంగా కీళ్లు లేదా అవయవ నష్టాన్ని కలిగిస్తుంది.ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ లో పీడియాట్రిక్ రుమటాలజిస్ట్ మరియు ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ అంజని గుమ్మడి, ఉమెన్ అండ్ చిల్డ్రన్‌లో మెడికల్ డైరెక్టర్ మరియు సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు సాధారణ జీవితానికి దగ్గరయ్యేలా చేయడంలో ముందస్తు రోగ నిర్ధారణ మరియు సత్వర చికిత్స యొక్క ప్రాము ఖ్యతను హైలైట్ చేశారు. ఆమె మాట్లాడుతూ , పిల్లలలో రుమాటిక్ వ్యాధుల బలహీనతను తగ్గించడానికి ఏకైక మార్గం నిపుణులచే సత్వర రోగనిర్ధారణ మరియు సత్వర చికిత్స, ఇది పిల్లలు దాదాపు సాధారణ జీవితాలను గడపడానికి అనుమతిస్తుంది. అలాగే, ఈ వ్యాధి ప్రగతిశీలం కావటం చేత ఈ పిల్లలకు పీడియాట్రిక్ రుమటాలజిస్ట్‌లచే నిశిత పర్యవేక్షణ అవసరం అని అన్నారు.

# నార్డ్ ఆంగ్లియా కాన్ఫరెన్స్‌లో 'ఓక్రిడ్జ్' ఉపాధ్యాయులు






హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యా ప్రమాణాలు పెంపొందించడం, వినూత్న బోధనా పద్ధతులను అన్వేషించడం కోసం వియత్నాంలోని హనోయిలో ఇటీవల జరిగిన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్‌లో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి (ఓఐఎస్బీ) ఫ్యాకల్టీ ప్రముఖ పాత్ర పోషించారు. ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్‌కు పదిహేను దేశాల నుంచి రెండు వందల మందికి పైగా విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, ఆలోచనా నాయకులు, అభ్యాసకులు సాంకేతికత ఏకీకరణ, విచారణ ఆధారిత అభ్యాస వాతావరణాలు పెంపొందించడంపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌లో అత్యాధునిక పద్ధతులపై మాట్లాడారు. ఈ ప్రపంచంలో విద్యార్థులను సక్సెస్ చేయడానికి పాఠ్యాంశాల్లో విభిన్న దృాఎక్కోణాల ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్‌పై వ్యాఖ్యాతగా ఉన్నారు. బోధన, అభ్యాసం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్లో విప్లవాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాన్ని చెప్పారు. టెక్నాలజీ అనేది అధ్యాపకులను ఎలా శక్తివంతం చేస్తుందో వివరించారు.

డిడిలు కట్టి అప్పుల పాలైన గొల్ల, కురుమలు

# తక్షణమే గొర్రెల పంపిణీని చేపట్టాలి

### ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొల్ల,కురుమలను మోసం చేశాడని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీ చేస్తామన్న మాటను తుంగలో తొక్కారన్నారు. గొల్ల కురుమలు డీడీల కోసం అప్పులు తెచ్చి, డీడీలు కట్టారని, డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా కూడా గొల్ల కురుమల లబ్దిదారులకు గొర్రెల పంపిణీ నేటికి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చే శారు. లేని పక్షంలో డీడీలు కట్టిన లబ్దిదారుల ఖాతాలో వడ్డీతో సహా చెల్లించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు కూడా మంత్రి పదవిలో చోటు కల్పించలేదని, కనీసం నామినేటెడ్ పదవుల్లో కూడా గొల్ల, కురుమలకు చోటు కల్పించలేదన్నారు. గొల్ల, కురుమలకు న్యాయం జరగని పక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భంగు పాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

# కార్యకర్తలు, పన్నా ప్రముఖ్‌ల కష్టం ద్వారా గెలిస్తే సంతోషం

### చేవెళ్ల బిజెపి అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పూడూరు మండలం, మన్నేగూడ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పూడూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామం 5 సార్లు తిరిగిన, ఇప్పుడు ఉన్న కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదు. ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది. కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి అని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన రంజిత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల యొక్క కష్ట సుఖాలు ఎట్లా తెలుస్తాయి. నేను ఇక్కడ పుట్టిన, పెరిగిన, మీతోనే ఉంటా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే .. రత్నం, మండల అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, యువ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, మహిళా మోర్చా నాయకురాలు మాధవి మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి

# కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేయాలని, మంచి ఫలితాలు సాధించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. మంగళవారం బహదూర్ పల్లి పరిధిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సైనికునిలా పని చేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేం దర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. అనంతరం మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, పున్నా రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , ఏ బ్లాక్, బి బ్లాక్ అధక్షులు డివిజన్ నాయకులు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవమతం చేయగలరని కోరుతున్నాము...

# 100 రోజుల కాంగ్రెస్ పాలనలో వైశ్యుల కల సాకారమైంది

## వైశ్యుల సంక్షేమం కోసం కృషి- చైర్మన్ కల్వ సుజాత గుప్త



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :వైశ్యుల సంక్షేమం , అభివృాఎద్ధి కోసం నిరంతరం కృాఎషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త అన్నారు. మంగళవారం కర్మన్ ఘాట్ లక్ష్మి కన్వెన్షన్ లో వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కల్వ సుజాత గుప్త ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వం లో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని , వంద రోజులు కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎన్నో ఎండ్ల కల సాకారం అయిందని అన్నారు. కార్పొరేషన్ ద్వారా పేద వైశ్యుల విద్య ,వైద్యం ,ఇండ్ల సహకారానికి కృాఎషి చేస్తానని తెలిపారు. అనంతరం వైశ్య వికాస వేదిక చైర్మన్ కాఛం సత్యనారాయణ గుప్తా మట్లాడుతూ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు , వైశ్య కమిషన్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన వైశ్యులకు రాజకీయంలో కూడా సమాన హక్కు సమాన వాటా అందించాలన్నారు. రాష్ట్ర జనాభాలో నాలుగు శాతం వాటాగా 30 లక్షల జనాభా ఉన్న వైశ్యులకు రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం దక్కట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచం స్మ్మ గుప్త, కల్వ శంకర్, వైశ్య వికాస వేదిక జనరల్ సెక్రటరీ నంగునూరు రమేష్, సభ్యులు రామ్ నరేష్, శ్రీనివాస్, కొత్త రవి, కోడమూరి దయాకర్, కాచం సాయి పెద్ద ఎత్తున వివిధ జిల్లాల నుండి వైశ్య నాయకులు పాల్గొన్నారు.

# కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ పరిధిలోని ఉదయ్ నగర్ కాలనీవాసుల సమావే శంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఏం.ఆర్.ఆర్. కాలనీ,పద్మ నగర్,ఉదయ్ నగర్,సూర్య నగర్ కాలనీల యందు పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎస్.ఎన్.డి. పీ.పనుల్లో బాగంగా మీ యొక్క చొరవతో దాదావు 95% పనులు పూర్తి కావడం జరిగింది.సింగిరెడ్డి శివారెడ్డి వెనుక ఉన్న సూర్య నగర్ కాలనీ వద్ద ఎస్.ఎన్.డి.పీ.పనులు పూర్తి చేయాలని కోరారు.కావున వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని కోరారు.అలాగే అక్కడ ఉన్న నాల పక్కన పార్క్ నిర్మించలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి అధికారులకు ఫోన్ చేసి పనులు వెంటనే ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని ఆదేశించారు.రెండు,మూడు రోజుల్లో బ్యాలన్స్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.అలాగే ఇట్టి పనులు పూర్తి అయ్యాక పార్క్ కూడా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే అవసరం ఉన్నచోట నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకోజు కృాఎష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి,సదానంద్ రెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 2047 కల్లా వికసిత భారత్ సాధ్యం కావాలంటే

# మళ్ళీ మోడీయే ప్రధానిగా ఉండాలి

### చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనికుల్కచర్ల మండల కేంద్రంలోని విజయ చందర్ గార్డెన్స్ లో కుల్లచెర్ల,చౌడాపూర్ మండలాల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నచేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ. కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూత్ అధ్యక్షులు పన్నా ప్రముఖుల మీద ఆధారపడి గెలిచినప్పుడు అదే నిజమైన గెలువు అని అన్నారు. పార్టీ నిర్మాణం కిందిస్థాయి వరకు పటిష్టంగా జరగాలి. అందుకోసం నూతనంగా ఏర్పడిన మండల కార్యవర్గ సభ్యులంతా కూడా అన్ని గ్రామాల్లో తిరిగి బూత్ కమిటీల నిర్మాణం చేసి పార్టీని బలోపేతం చేయగలరు అని అన్నారు. కచ్చితంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగరడం తథ్యం మూడు లక్షల ఓట్ల మెజారిటీతో పార్లమెంటు సీటును మోడీ గారికి కానుకగా ఇద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, మాజీ .. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద నాయక్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, యువ నాయకులు మిట్టా పరమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్,కుల్కచర్ల చౌడవూర్ మండలాల అధ్యక్షులు సురేష్, బందయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణవురం వెంకటయ్య, మరియు సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బి కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను మంగళవారం మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్ర మ ంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్, సితారాం రెడ్డి ,డివి జన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య ,ఉదయ్ కిరణ్ ,శ్రవణ్ గౌడ్ ,అనిల్ ,జెమిని ,వెం కట్ ,భూపాల్ రెడ్డి ,వెంకట దినేష్ ,సుబ్రహ్మణ్యం ,సురేష్ గౌడ్ ,సునీత ,అలీ ,మహేశ్వర్ గౌడ్ ,రాజేష్ ,కిషోర్ ,హర్ష ,ప్రీతం ,సాయి ,వేణు ,హరీష్ ,పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072